తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రచ్చం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

22 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 77

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

**ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు**

**ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ**

**నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ**

తరంగాలు–హైదరాబాద్,

ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట్ 22న ఈడీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ ఆందోళన చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ఆదానీకి పనికొచ్చే విధంగా మార్పు చేశారని విమర్శించారు. ఎన్డీటీవీ, అంబుజా సిమెంట్, జీవీకే గ్రూప్స్‌పై ఈడి దాడి చేస్తే..

-మిగతా 2 లో



# పారదర్శకంగా...
# వేగంగా భూసేకరణ

## ఏరోజుకారోజు... వివరాలు అందించాలి



- దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్ల తదితర పనులపై ఆరా
- ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

తరంగాలు–హైదరాబాద్,

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర

-మిగతా 2 లో



## దేశంలో జనగణనకు రంగం సిద్ధం

వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం

న్యూఢిల్లీ,

దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల

-మిగతా 2 లో

# రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ

**ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు**



**రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం**


**ప్రభుత్వం అర్ధసత్యాలు, అసత్యాలను చెబుతోంది**

**మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు**

తరంగాలు–హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో

-మిగతా 2 లో



## కాశ్మీర్ ఎన్నికలపై బీజేపీ దృష్టి

కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ,

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్టానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

-మిగతా 2 లో




## బీజేపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**ఉలాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి**

**ఉహామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ**

తరంగాలు–హైదరాబాద్,

బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷–డ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ

-మిగతా 2 లో



## అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

- కెటిఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా

-మిగతా 2 లో



## హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నలు

జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై పిటిషన్

హైదరాబాద్, జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధుల గురించి చెప్పాలని ఏఏజీకి ఉన్నత న్యాయస్థానం సూచించింది.

-మిగతా 2 లో

# వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్



**దేశంలో అముందస్తు చర్యలకు దిగిన కేంద్రం**

**కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ**

తరంగాలు–న్యూఢిల్లీ,

మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగుచూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి. దీంతో.. కేంద్రం హైలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది.

-మిగతా 2 లో

ఎడిటర్ : రత్నం వారాగ్రా
జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# పారదర్శకంగా.. వేగంగా భూసేకరణ

(మొదటి తరువాయి)

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్



(189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

(మొదటి తరువాయి)

అన్ని కంపెనీలు ఆదాని పరమయ్యాయన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్‌పై ఆదానిపై కామెంట్ చేస్తే సీబీఐ రైడ్ చేసిందన్నారు. ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీ షేర్లు పెడుతున్నాయని... ఎవరి ప్రోద్భలంతో ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీషేర్లు పెడుతున్నదో ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విదేశీ పర్యటనలో కూడా ఆదానిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆదాని, అంబానీలతో వ్యాపారాలకు మోడీ అండదండలు ఇస్తున్నారని...మాట వినని కార్పొరేట్ సంస్థలను ఈడి, ఐటీలతో రైడ్స్ చేయిస్తూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన జీవీకే గ్రూప్స్, కృష్ణపట్నం పోర్ట్ వాళ్ళని బెదిరించారన్నారు. మోడీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈడీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. దేశంలోనే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల్లో ఆదాని గ్రూప్స్‌కే కంపెనీ అనుమతులు ఇవ్వాలని మోడీ ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని గ్రూప్స్ ద్వారా బయట దేశాలకు తరలిస్తున్నారన్నారు. మనీలాండరింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మోడీ, ఆదాని, సెబీ చైర్ పర్సన్ ముగ్గురు కలిపి దేశ సంపదను దోచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కోసం మోడీ, సెబీ చైర్ పర్సన్ పని చేస్తున్నారని.. దీని పరిష్కారం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని.. అప్పుడే ఇందులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు చేశారు. 10 ఏళ్లుగా మోడీ రాజ్యాంగమైన సంస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ప్రాణమిత్రులకు మొత్తం దేశాన్ని కట్టబెట్టారన్నారు. ఆదానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆదాని వ్యాపార అభివృద్ధికి మోడీనే కారణమని... మోడీ అవినీతిపై ఎక్కడ మాట్లాడనివ్వరన్నారు. పార్లమెంట్‌లో మైకులు కట్ చేస్తున్నారని అన్నారు. మోడీ అవినీతిపై నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మీడియా సమావేశాలు పెట్టామన్నారు. ప్రభుత్వ సంస్థలను అదానీ సంస్థల అభివృద్ధి కోసం వాడుకుంటున్నారని మధుయాష్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ

(మొదటి తరువాయి)

ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

(మొదటి తరువాయి)

కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్‌ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేడ్కర్‌కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్ పేయీ విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు. గురువారం రోజున బీఆర్ఎస్ నిర్వహించే ధర్నాకు కనీసం వెయ్యి మంది రారంటూ మంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# దేశంలో జనగణనకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు.

# కాశ్మీర్ ఎన్నికలపై బీజేపీ దృష్టి

(మొదటి తరువాయి)

సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014-20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

# హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నలు

(మొదటి తరువాయి)

ఈక్రమంలో హైడ్రా స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని ఏఏజీ పేర్కొన్నారు. మరోవైపు హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నించింది. స్థల యజమానులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని తెలిపింది. స్థానిక సంస్థల అనుమతితో నిర్మాణాలు జరుగుతాయని పేర్కొంది. 15-20 ఏళ్ల తర్వాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణమంటూ కూల్చివేయడ మేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. మరోవైపు చెరువుల పరిరక్షణ కోసమే హైడ్రా ఏర్పాటైందని ఏఏజీ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని చెప్పారు. జన్వాడలో ఉన్న ఫాంహౌస్ జీవో 111లోకి వస్తుందని పేర్కొన్నారు. జీవో 111 పరిధిలోని భూములు, ఫాంహౌజ్‌లు నీటిపారుదల శాఖ చూస్తోందని వివరించారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు లేదని ఏఏజీ తెలిపారు. కూల్చివేతల గురించి చర్చించాల్సి ఉందని హైకోర్టు తెలిపింది. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. యజమాని ప్రదీప్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, శంకర్‌పల్లి తహసీల్దార్, చీఫ్ ఇంజినీర్‌ను చేర్చారు. ఉస్మాన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో తన ఫాంహౌస్, పొలం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

(మొదటి తరువాయి)

ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు. వాటిలో ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢీల్లీలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు.

# బీజేపి సభ్యత్వ నమోదు ప్రారంభం

(మొదటి తరువాయి)

సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**-భువనగిరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణ రావు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణరావు వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్ని రికార్డులను పరిశీలించారు. ఔట్ పేషంట్స్ సర్వీస్ లను పరీక్షించారు. జ్వర కేసుల నమోదును పరిశీలించారు. అనంతరం వేముల కొండ ఆరోగ్య ఉప కేంద్రంలో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన పిల్లలందరికీ టీకాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిధ్, సూపర్వైజర్ లు ప్రవీణ్, అనురాధ, మరియమ్మ ఏ ఎన్ ఎం వినోద, సుస్మిత, కృష్ణ వేణి, సౌజన్య, రామలీల, కవిత, సూర్యకాంతం, పావని నీరజ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

**-ఆర్డినరీ బస్సులను ఆపాలి వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్ ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 12 సంవత్సరాల క్రితం రిక్వెస్ట్ బస్టాండ్ మంజూరైంది పూర్తిస్థాయిలోన బస్టాండ్ నిర్మాణం చేయడంలో ప్రభుత్వం లోపంగా ఉండడంతో పని మొదలు పెట్టి మధ్యలో వదిలేసిన పరిస్థితి ఉందన్నారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచిన కుంభం అనిల్ రెడ్డికి వినతి పత్రం అందజేసి సమస్య వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఎమ్మెల్యే వెంటనే రిక్వెస్ట్ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయిస్తా అని హామీ ఇచ్చి మర్చిపోయిన పరిస్థితి ఉందన్నారు ఎమ్మెల్యే స్పందించి నెల రోజుల్లో బస్టాండ్ వద్దా నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు మండల కేంద్రానికి విద్యార్థులు ఏదో విధంగా వచ్చినా కళాశాలకు రావాలంటే కళాశాల వద్ద బస్సులు ఆగకపోవడంతో మండలంలోని టౌన్ లో దిగిన తర్వాత కళాశాల వరకు నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి వస్తుంది కళాశాలకు రావాలంటేనే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి కనిపిస్తావుందన్నారు అదే విధంగా కళాశాల సమయం అయిపోయిన తర్వాత కళాశాల వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు కళాశాల బయట బస్సుల కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండ కొట్టిన వర్షం వచ్చిన బస్టాండ్ ఉంటే అందులో నిలబడటానికి అవకాశం ఉంటుంది కానీ వర్షం వచ్చిన ఎండ కొట్టిన ఎండల్లో వర్షంలో ఉండవలసిన పరిస్థితి కనిపిస్తా ఉందన్నారు అదే విధంగా కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్ ను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలన్నారు, బస్టాండ్ నిర్మాణం అయేంతవరకు కళాశాల వద్ద విద్యార్థులకు అనుగుణంగా బస్సులు ఆపి విద్యార్థులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఫర్దిన్ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ కళాశాల నాయకురాలు బిందు, నవనీత, రుచిత, వెన్నెల తదితర నాయకత్వం పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్

**-పినపాక మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహణ**
**-స్వాతంత్ర్య పూర్వం నుండి మాల, మాదిగ అన్నదమ్ములు లెక్క ఉన్నాం**
**-ఎస్సీ వర్గీకరణ చేస్తే ఊరుకునేదే లేదు**




**పినపాక /తరంగాలు**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పినపాక మండలంలోని మాల మహానాడు ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల, మాదిగ అన్నదమ్ములెక్క కలిసి ఉండే వారిని విడదీయడానికి మోదీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. ఓట్ల కోసం విడదీసి పాలించాలని మోదీతో మందకృష్ణ మాదిగ చేతులు కలిపారని అన్నారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలపైన అవుతున్న ఇటువంటి రాజకీయం చూడలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. కులాల మధ్య చిచ్చుపెట్టే మోదీ ప్రభుత్వాన్ని డాం డాం అని నినాదించారు. కులాల వర్గీకరణ లేకుండా అందరం కలిసి మెలిసి ఉందామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాలమహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుది గొండ రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవి, పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు కోడిరెక్కల రమేష్, సహాయ కార్యదర్శి బోడ సర్వేష్, నిట్టా వెంకటేశ్వర్లు, పినపాక మండల ఉపాధ్యక్షులు సల్ల మోహన్, పినపాక యూత్ అధ్యక్షులు తెలి మున్నా, మైపా వీరబాబు, నరేష్, నల్ల సాంబ, లక్ష్మణ్, కాపుల రమేష్, సంపత్, తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం

**-ఎంపీడీవో రామకృష్ణ పిలుపు**




**పినపాక/తరంగాలు**

పర్యావరణం అంతటినీ ఓపికతో భరించేది భూమాత, భూమిపై పెరిగే మొక్కలు అని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమం చేపడుతున్నట్లుగా ఆయన తెలియజేశారు. బుధవారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో సెక్రెటరీలతో ఈజీఎస్ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. అమ్మ కుటుంబమంతటినీ బాధ్యతగా ఒక గొడుగు కింద సంరక్షిస్తే పర్యావరణంలోని జీవరాశులన్నింటి మనుగడకు మొక్కలు కీలకం అన్నారు. వానాకాలం లో మొక్కలు నాటడానికి అనువైన సమయం అని వన మహోత్సవం నిర్వహిస్తూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని తమతమ గ్రామపంచాయతీలలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి, సెక్రటరీలు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా

# రత్నపురం శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నిక



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ గణేష్ ఉత్సవ సమితి సన్నాహక సమావేశం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ నల్గొండ రోడ్ భువనగిరిలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 7న వినాయక చవితి సెప్టెంబర్ 16న నిమర్జనం ఉంటుందని నిర్ణయించడం జరిగింది . 2024 నుండి 2026 వరకు భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా రత్నపురం శ్రీశైలం ఉంటారని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అత్యంత వైభవంగా జరగడానికి నా వంతు కృషి చేస్తాను. హిందూ ధర్మ రక్షణ కోసం హిందూ సంప్రదాయ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని త్వరలో నూతన పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు సుర్వి శ్రీనివాస్ , పట్నం కపిల్, పూస శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, మెరుగు మధు, ఆకుల మహేందర్, బాల్ శంకర్, నల్లమస్ వెంకటేశ్వర్లు, బండ శ్రీకాంత్, గౌలికర్ కిషన్ జి, రాళ్ల బండి కృష్ణ చారి, పోకల రవీందర్, బెల్లంకొండ సాయికిరణ్, వాసం సాయికిరణ్, కదారి మల్లేష్, మేకల భాను, సూర్వి మణికంఠ , పెంట నితీష్, నామోజు రాజు, సురేష్, భరత్, భాస్కర్, కృష్ణ, వివిధ గణేష్ మండప నిర్వాకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటుండగా రెడ్

# హ్యాండెడ్ గా పట్టుకున్నాం

**-ఏసీబీ డీఎస్పీ**



**పినపాక /తరంగాలు**

ఆళ్లపల్లి ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నాగరాజును లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి రమేష్ తెలిపారు. వీరిద్దరి చేతులను టెస్ట్ చేయగా పింక్ కలర్ వచ్చినట్లు చెప్పారు. లంచం డిమాండ్ చేస్తున్నారంటూ బాధితులు తమను సంప్రదించడంతో పట్టుకున్నామన్నారు. ఎంపీవో, కార్యదర్శి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## టి జె యు ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ మీట్ ది ప్రెస్ లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు షానూర్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపాలెం లిఫ్టును ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మంగళవారం రాత్రి వీర్లపాలెం గ్రామంలో అడవిదేవుల పల్లి, వీర్లపాలెం, ముది మాణిక్యం, బాలెంపల్లి, గ్రామాలకు వచ్చేటువంటి నీటిని లిఫ్టు ద్వారా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నిన్న ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ లిఫ్ట్ ద్వారా వచ్చేటువంటి వాటర్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. లిఫ్ట్ ద్వారా వాటర్ విడుదల చేసినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# కీటక జనిత వ్యాధులపై సమీక్ష

**-జిల్లా వైద్యాశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**





**తరంగాలు-మహబూబాబాద్**

బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు మరియు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి, హెల్త్ సూపర్వైజర్లకు, కీటక జనతా వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భాగంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాకాలంలో ముఖ్యంగా చికెన్ డెంగ్యూ, మలేరియా ఫైలేరియా, డెంగ్యూ, వ్యాధులు రాకుండా, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే చేయాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, హాస్టల్స్ విజిట్ చేయాలని, జ్వరం వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించాలని, మందులు సరిపడా ఉంచుకోవాలని, కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి.రాజు, గీతా, హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్ముద్దీన్, వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు పాలాభిషేకం షేకం

**-జిల్లా ఇన్చార్జ్ కూరెల్ల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షుడు బూసిమహేష్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ రాష్టంలోని మాదిగలు 30 సంవత్సరాల నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నారు వారికి సుప్రీమ్ కోర్ట్ లొ తీర్పు అనుకూలంగా వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏబీసీడీ వర్గీకరణ చేయడానికి మేము



సిద్ధంగా ఉన్నాము అని అసెంబ్లీలొ మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వెంటనే ఇంప్లిమెంటేషన్ చేయాలి. అది ఆలస్యం ఐనా కొద్ది ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరుకుంటూ మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలముల పరశురాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ బోట్ల శ్రీను, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వెంకట్, రాష్ట్ర నాయకులు వడ్డే పల్లి యాదగిరి, జిల్లా నాయకులు కాలకుంట్ల రమేష్, ఆలేరు మండల అధ్యక్షులు బైరపాకసురేష్, రాజపేట మండలాధ్యక్షులు దుబ్బాసి శ్రీనివాస్, బోట్లఅనిల్, మోత్కుపల్లి రవి, జలిగం శ్రీకాంత్, బోట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బాగు చేస్తేనే వారి భవిష్యత్తు మెరుగు

**-ఎమ్మెల్యే- బిఎల్అర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నేను నా మిర్యాలగూడలో ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పాటుపడతానని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బకల్ వాడి పాఠశాలలో టాయిలెట్స్ నిర్మించి విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావడానికి తన ఎస్ డి ఎఫ్ నిధులనుండి నిర్మించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఎమ్మెల్యే ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వం పేద పిల్లల బడులను బాగు చేయడం ద్వారా వాళ్ల భవిష్యత్తును మెరుగుపరచడానికి కృషి చేస్తుందని అందులో భాగంగా ప్రతి పాఠశాలలో కనీస వసతులు టాయిలెట్స్ మంచినీరు పరిసరాల పరిశుభ్రతను నా వంతు కృషిని స్థానిక శాసనసభ్యులుగా కొనసాగిస్తున్నానన్నారు. అదేవిధంగా ఆగస్టు 15 ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అత్యున్నతమైన డాన్స్ మరియు ఎన్సిసి పరేడ్లో క్రమశిక్షణతో ప్రదర్శనమిచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జానపద దినోత్సవం వేడుకలకు సతీష్ మహిళా డప్పు కళా బృందం



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మహిళా డప్పు కళా బృందానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు అందె మ్యూజిక్ అకాడమీ నుండి పిలుపు రావడంతో వైజాగ్ కీ మహిళా డప్పు కళాకారులూ బయలుదేరారు. ఈ సందర్భంగా సతీష్ మహిళా డప్పు కళా బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ లో జాతీయ జానపద దినోత్సవం నిర్వహించనున్న వేడుకలకి తమ బృందానికి పిలుపు రావడంతో తమ బృందానికి ఇంత చక్కని అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,, మామిడి హరికృష్ణ గారికి అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని అన్నారు. సతీష్ మాట్లాడుతు తమ గ్రామం & మండలం నుండి కళాకారులకీ ఈ అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని. వీరు చేసే డప్పు నృత్య ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంటుందని వీటిని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా యావత్తు ప్రపంచానికి తెలుస్తుందని మా మండలానికి మంచి పేరును తీసుకువస్తున్న మహిళా డప్పు కళాకారులకు ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమం మహిళా డప్పు బృందం కళాకారులూ పాల్గొన్నారు.

# మురికి కాల్వల పూడిక తీయాలి

**-విష జ్వరాలు ప్రబలుకుండ చర్యలు తీసుకోవాలి**
**-మురికికాలువలను పరిశీలించిన సీపీఎం**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన మురికి కాల్వల పూడిక తీత పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీతారాంపురం మురికి కాల్వను సీనియర్ జర్నలిస్ట్ ఆయూబ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ0లో ప్రధానంగా రెండు మురికి కాల్వలు ఉన్నాయని వాటిలో చెత్త, చెదారం, కంప చెట్లు, వ్యర్థలతో నిండి



ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిగా పూడిక తీయకపోవడంతో పారిశుధ్యం లోపించి దోమలు, ఈగలు పందులు వ్యాప్తి చెంది విషజ్వరాలు సోకుతున్నాయన్నారు. ప్రతి ఇంటిలో ఒకరు జ్వరం బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పూడిక తీత పనులకు 50 రోజుల కిందట కౌన్సిల్ తీర్మానం చేసిన ఇప్పటి వరకు టెండర్లు పిలువకపోవడంతో పనులు నిలిచిపోయన్నారు. ప్రస్తుత వర్ష కాలంలో వర్షాలు పడుతున్నాయని సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు మంచనా పడుతున్నారన్నారు. దీనికి తోడు పందులు, విధి కుక్కలు పెరిగిపోయన్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని చెప్పారు. వెంటనే కౌన్సిల్ సమావేశం నిర్వహించి పూడిక తీత పనులు కోసం టెండర్లు వెంటనే పిలిచి పనులు చేపట్టాలన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద నీళ్లు రోడ్ల పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, రవి నాయక్, నాయకులు గుంటోజు వీరాచారి, విష్ణు,సైదులు, రఫీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల లో సీట్ల సంఖ్య పెంచాలి

**-బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ సంఘ హాస్టళ్ల సంఖ్య పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేటలోని సిపిఐ కార్యాలయం ధర్మ బిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు ప్రైవేటు హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్నారని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ హాస్టళ్ల సంఖ్య పెంచి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు



చెల్లించాలని, అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 కాలేజీ హాస్టల్స్, అన్ని జిల్లాల్లో 5 కాలేజీ హాస్టల్ లో మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అదనపు సెక్షన్లు కేటాయించి సీట్లు ఇవ్వాలని పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించి విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తాము అధికార0 లో ఉన్న పది సంవత్సరాల కాలంలో, సంక్షేమ హాస్టలకు కనీస0 సున్నం కూడా వేయించలేదని, సంక్షేమ హాస్టల్లో కు రక్షిత మంచినీరు కానీ సరైన మరుగుదొడ్ల సదుపాయం కానీ కల్పించలేకపోయారని, హాస్టల్లో చదువుకునే బావి భారత పౌరుల పైన నాటి తెలంగాణ ప్రభుత్వం అత్యంత పాశవికంగా ప్రవర్తించిందని, కనీసం ఈ ప్రభుత్వమైనా, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల విద్యార్థుల ఆరోగ్య పట్ల వారి బాగోగుల పట్ల వారి వసతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు ఆయన వెంట విద్యార్థి సంఘం నేతలుకొమ్రాజు వెంకట్, కత్తి సైదులు , D, నిఖిల్ చక్రవర్తి, జయంత్,, వై శివ, ఆర్ నరేందర్, బి సంతోష్, బి అశోక్, అకిరా నందన్ ధృతి పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ పై సమీక్షా సమావేశం

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**



**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు,తల్లాడ మండలాల తహసీల్దార్ లతో సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల అగ్రికల్చర్ అధికారులు తో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రైతు రుణమాఫీ,ధరణి గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లోని రైతుల రుణమాఫీ వివరాలు తెలుసుకొని, లబ్ధిదారులు ఖాతాల్లో మూడు విడతలుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు పరిచిన రుణమాఫీ ఖాతా వివరాలు తెలుసుకున్నారు. ప్రజల్లో వున్న రుణమాఫీ పై ఉన్న నివృత్తిని తొలగించి రైతులకు సరైన పూర్తి సమాచారం అందించాలని తెలియజేశారు. రైతులకు బ్యాంక్ ఉద్యోగులు ద్వారా,అగ్రికల్చర్ అధికారులు ద్వారా పూర్తి సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం తహసీల్దార్ లతో సత్తుపల్లి నియోజకవర్గం లోని భూ సమస్యలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి,పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్పా రెడ్డి, కల్లూరు,పెనుబల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజీబోయిన కోటేశ్వరరావు మరియు 5 మండలాల తహసీల్దార్ లు,5 మండలాల అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు

**-ఎస్సై రాజ్ కుమార్ కు శాలువాతో ఘన సన్మానం**




**పినపాక,/తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యత చేపట్టిన రాజ్ కుమార్ ను పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తి విలేకరి వృత్తియని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతూనే శాంతి భద్రతల పరిరక్షణలో విలేకరులు పాలుపంచుకోవాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిలపై దృష్టి సారించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమన్నారు. ప్రస్తుత యువత చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి యువత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా పట్టుదలతో కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళల పట్ల సోదరి భావనతో మెలగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని కొనసాగిస్తామని, శాంతి భద్రత పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, ఉపాధ్యక్షుడు గోడిసెల యోగి, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, యాకన్నా, కొంపెల్లి నాగేష్, గుమాసు వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఆదివారం నాడు బోనగిరి పట్టణంలో జరిగిన జాతీయస్థాయిగా పోటీలు సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థిని విద్యార్థులు మెడల్స్ సాధించడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను బుధవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఆత్మవిశ్వాసానికి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకాడమి జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు మాట్లాడుతూ మా విద్యార్థిని విద్యార్థులు ఈ బహుమతులు గెలుపొందటం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్తుకు చివరి అవకాశం

## మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత కరెంట్ కోసం గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పట్టణ ప్రజలు ఉచిత కరెంట్ రానివారు (ప్రజాపలనా సైట్లో నాట్ అప్లైడ్ అని నమోదు అయినవారు) ఆన్లైన్లో ఎడిట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం అనీ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ యూసఫ్ లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలు సంబంధిత కరెంట్ బిల్లు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, సెల్ ఫోన్ నెంబర్ తో మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని మున్సిపల్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## భారత్ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**తరంగాలు/ఖమ్మం టౌన్/**

ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా కన్వీనర్ ,దామల సత్యం, ప్రతినిధి శ్రీనివాస్, మల్లయ్య, జై భీమ్ ఈరోజు ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా వ్యతిరేకంగా భారత్ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి వ్యాపారస్తులకు విద్యాసంస్థలకు, ప్రభుత్వ అధికారులకు, పోలీసు, వారికి ప్రతి ఒక్కరి కూడా ఖమ్మం జిల్లా మాలమాలమహనాడు నుంచి ఈ బందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం, మాల మహానాడు జిల్లా కన్వీనర్ దామల్ల సత్యం, అధికారి ప్రతినిధి కొట్టేముక్కల శ్రీనివాస్, మల్లయ్య .భద్రం. రవికుమార్, ,రాధాకృష్ణ మరియు జిల్లా మాల మహానాడు నాయకులు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి రైల్వే లైన్ మంత్రి గారికి లైన్ మార్చాలని విజ్ఞప్తి చేసిన


### -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు లెనిన్



**తరంగాలు ,పాలేరుఆర్సీ :**

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి డోర్నకల్ టు గద్వాల రైల్వే లైను అలైన్మెంట్ మార్చాలని వారికి వినతి పత్రం ఇచ్చారు దానికి రైల్వే మంత్రిగారికి ముఖ్యమంత్రి గారితో లెటర్ పెట్టిచ్చి తాను మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో మాట్లాడి ఢిల్లీ వెళ్లి రైల్వే మంత్రిగారికి పాలేరు నియోజకవర్గంలో ఈ రైల్వే లైను వెళ్లడం వలన ఎంతో విలువైనటువంటి వ్యవసాయ భూములు కోల్పోతున్నారు కావున మార్చి మరొక అలైన్మెంట్ లైన్ ఇవ్వాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు లెనిన్ రైల్వే లైన్ మంత్రికి మరియు ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డికి వినతి పత్రం అందించారు తదనంతరం పోటు లెనిన్ మాట్లాడుతూ వ్యవసాయ భూములు కోల్పోతున్నారు అని ఆవేదన చేశారు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని చెప్పారు

## జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానించిన టీఎన్జీవోస్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

నూతనంగా విద్యాశాఖ అధికారి గా పదవి బాధ్యతలు చేపట్టిన జ్ఞానేశ్వర్ ను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా యూనియన్ టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నూతనంగా విద్యాశాఖ అధికారి గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్,కార్యదర్శి వేణుగోపాల్ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ యూనియన్ ముందుంటుందని అలాగే విద్యా శాఖలోనీ మినిస్టరియల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ విద్యాశాఖా ఫోరం అధ్యక్షులు ఎస్ బి శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణ మహమ్మద్ యూసఫ్,విద్యాశాఖ ఫోరం నాయకులు బాబ్జి,నిరంజన్ రెడ్డి,మానస,నాగరాజు,సృజన్, చందు, తదితరులు పాల్గొన్నారు

# కలకత్తా హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న**
**-సబ్ డివిజన్ కార్యదర్శి చిర్రా యాకన్న**
**-పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్**




**తరంగాలు -దంతాలపల్లి**

కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారం హత్య ఘటనకు సంఘీభావంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు.ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేది అనుమానం కలిగిస్తోందన్నారు,దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,మహిళలపై జరుగుతున్న అగయిత్యాలను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తేవాలని, ముఖ్యంగా సమాజంలో పెను బూతంగా మారిన డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి త్వరితగతిన నిందితులకు ఉరిశిక్ష పడే విధంగా ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమేష్, ప్రసాద్, వీరన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫోటో జర్నలిస్ట్ మిత్రులకు సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్స్ కు అభినందన సభఇటీవల రాష్ట్రస్థాయి అవార్డులను అందుకున్న వరంగల్ జిల్లాకు చెందిన ఫోటో జర్నలిస్టులకు యూనియన్ (టి యు డబ్ల్యు జె- హెచ్ 143) ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ఫోటోగ్రాఫర్స్ గోకారం శ్యామ్ కుమార్, వీరగోని హరీష్, చేతి శ్రీనివాస్,ప్రతాప్,కె రమేష్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ ఆర్ లెనిన్,నాయకులు కె. అనిల్ గౌడ్,ఎన్.సుభాష్,అంతడుపుల శ్రీనివాస్,బొడిగే శ్రీను,శ్రీకాంత్, దిలీప్,వేణు ప్రసాద్,లక్ష్మణ్, కరుణాకర్,మున్న తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**తరంగాలు /భూపలపల్లి ప్రతినిధి**

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ – భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎక్స్ ఎంప్లాయిస్ డిపెండెంట్లకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. బుదవారం సాయంత్రం సింగరేణి జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 14 మంది డిపెండెంట్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.అదేవిధంగా వివిధ కారణాలతో మరో నలుగురు డిస్మిస్ కాగా వారిని కూడా తిరిగి విధుల్లోకి తీసుకోడానికి నియామక ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం సయ్యద్ అబీబ్ హుస్సేన్, ఎస్ ఓ టు జీఎం వెంకటరామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డిఎం&హెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున కాలానుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పిలుపునిచ్చారు. బుదవారం కాశిబుగ్గ,దేశాయి పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన మలేరియ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాల తెలుసుకున్నారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి కీ తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి దోమల ద్వారా,నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు జిల్లాలో అదుపులోనే ఉన్నాయని,ప్రజలు వ్యాధుల పట్ల భయభ్రాంతులకు గురికాకుండా జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని తెలిపారు.ఈ సందర్భంగా నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుని ఇంటి చుట్టుపక్కల ఆల్ఫా సైఫర్మెత్రిన్ అనే దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్,డాక్టర్ భరత్,ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్,హెల్త్ సూపర్వైజర్లు సదానందం, మధుకర్,సి ఓ జన్ను కోర్నెల్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో రాణించిన చిన్నారులను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అభినందించారు.గత నెల 19 నుండి 21 తేది వరకు జాతీయ అండర్ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో నిర్వహించిన 7వ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వరంగల్ ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భిక్షపతి తనయుల్కెన కట్ల ధీరజ్ సాయి,కట్ల వేధాంశ్ లు ఇద్దరు ఈ పోటీల్లో స్వర్ణ, రజిత పతాకాలను సాధించారు.ఇందులో వేధాంశ్ ఫ్రీ స్టైల్ విభాగం స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా,ధీరజ్‌సాయి మిక్సిడ్ విభాగంలో రజిత పతాకాన్ని గెలుచుకొని థాయిలాండ్‌లో నిర్వహించబడే ఇంటర్‌నేషనల్ స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పతకాలను గెలిచిన చిన్నారులకు పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ఉన్నత విద్య అభ్యసించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ పాల్గోన్నారు.

# విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే

**-జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్.**




**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసి వారికి మంచి భవిష్యత్తును అందించడంలో ఉపాధ్యాయులకు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ...ముందుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ, ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలు అందించడంలో విశేష కృషి చేశారని ప్రస్తుతం పదోన్నతి ద్వారా ఉన్నత పాఠశాలకు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితులు, పిల్లలు, బోధన విధానాలు, పరీక్ష విధానాలు వేరుగా ఉంటాయి కాబట్టి ఈ శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపరచడం ద్వారా మంచి భవిష్యత్తు తరాలని తయారు చేయాలని, కేవలం ఈ శిక్షణలోనే కాకుండా సీనియర్ ఉపాధ్యాయుల నుండి నిరంతరం విషయాలను తెలుసుకొని నాణ్యమైన బోధన్ అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ జిల్లాలో 680 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదోన్నతి పండగ మొదటి విడతలో 130 మంది ఇంగ్లీష్ ఫిజిక్స్ మరియు సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకొని సందేహాలు అన్నిటిని నివృత్తి చేసుకొని పాఠశాలలో నాణ్యమైన బోధన అందించాలని నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్ వ్యవహరించగా, జిల్లాలో పై సబ్జెక్టులలో పదోన్నతి పొందిన 130 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు 15 మంది డిఆర్పీలు పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫొటో జర్నలిస్టులకు ఘన సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డులు పొందిన క్లబ్ సభ్యులైన ఐదుగురు ఫొటో జర్నలిస్టులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫొటో జర్నలిస్టులు గోకారపు శ్యాంకుమార్,వీరగోని హరీష్,చేతి శ్రీనివాస్,కుడుతాల రమేష్,మెరుగు ప్రతాప్ లను క్లబ్ కార్యవర్గం శాలువా కప్పి,పూలదండలు వేసి,మెమోంటోలు అందించి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య,కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షులు గొకారపు శ్యాంకుమార్,కొడిపెల్లి దుర్గాప్రసాదరావు,అల్లం రాజేష్ వర్మ,జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్,పొడిచెట్టి విష్ణువర్ధన్,ఈసీ మెంబర్లు వీరగోని హరీష్,జి దిలీప్,శ్రీకాంత్,మంచాల రాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ఎర్రుపాలెం మండలం: బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాలలో మౌళిక సదుపాయాలు,విద్యా బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య కు ప్రాధాన్యత నిచ్చి, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం తో అటు పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని,గొప్ప లక్ష్యం ఏర్పరచుకొని,ఏకాగ్రత, పట్టుదల తో లక్ష్య సాధన చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసి,భోజనం నాణ్యత, పాఠశాల సమస్యలు, సౌకర్యాలపై నివేదిక సమర్పిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సమష్టిగా పరిష్కరించాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
అనధికార భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను రెవెన్యూ,ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులు సమష్టిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్య రాణి తో కలసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పై నియమించిన బృందాలకు సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తుల స్క్రూటిని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పోర్టల్ లో దాకాలైన దరఖాస్తులను పరిశీలించి ఒక్కే సర్వే నంబర్ లో వచ్చిన దరఖాస్తులను ఒక్క రోజు ఫీల్డ్ విజిట్ కి వెళ్ళాలని, ఫీల్డ్ విజిట్ కి వెళ్ళే రెండు రోజుల ముందుగానే ముందస్తు గా ప్లాన్ చేసుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం దరఖాస్తుదారునకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అందుకు గాను రూట్ మ్యాప్ ప్రణాళికలు రూపొందించు కోవాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఆగస్టు 26,2020 లోపు రిజిస్ట్రేషన్ అయి, దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, స్క్రూట్ నీ విషయంలో చాలా పకడ్బందీగా సర్వేచేయాలని, సర్వే నెంబర్ పరిశీలనలో నెంబర్ ఎక్స్ టెంట్, లింక్ డాక్యుమెంట్, ఈసీ ను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని కరెక్ట్ ఉన్నట్లయితే యాప్ లో అప్లోడ్ చేయాలని ఏదైనా పొరపాటు ఉన్నట్లయితే రిజెక్ట్ చేయాల్సిన అవసరం ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. వారం రోజులలో సుమారు 100 దరఖాస్తుల పరిశీలించేలా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని, మండలాలు, గ్రామాల వారీగా క్షేత్రస్థాయి లోరెవెన్యూ ,ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించి ముందస్తు నివేదికలతో దరఖాస్తులను పరిశీలించి యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా ఏ పి ఓ రామా రవీందర్,జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి రత్నకుమారి, ఎల్ఆర్ఎస్ సెక్షన్స్ సూపర్డెంట్ రంజిత్, ఇరిగేషన్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గ యూపీహెచ్సి ను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. బుధవారం వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం లో అందుతున్న వైద్యంపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు, ల్యాబ్ టెస్టు ల వివరాల రిజిస్టర్ను పరిశీలించారు. ఈ మాసంలో ఒక డెంగీ కేసు నమోదై చికిత్స అందించడం జరిగిందని, ప్రతి రోజు 40 నుండి 50 రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని యూపీహెచ్ సి డాక్టర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు అనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సి డాక్టర్ కిరణ్, తహసీల్దార్ ఇక్బాల్, సూపర్వైజర్ మోహన్, యూపీహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలయపాలెం సమీపంలో పిడిఎస్ బియ్యం పట్టివేత



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా పాలేరు:**
పేద ప్రజలకు అందించే ప్రభుత్వ పిడిఎస్ బియ్యం పై ప్రజలలో మంచివి కాదనే అపోహ పుట్టించి అక్రమంగా బుక్కుతూ రాష్ట్రం దాటిస్తున్న దళారులకు తిరుమలాయపాలెం పోలీసులు ఇనుప బోన్ వేశారు. ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ తన సిబ్బందితో కలిసి బుధవారం తెల్లవారుజామున పిండిప్రోలు గ్రామం సమీపంలో ఓ వెంచర్ లొ ఆంధ్రాకు తరలించేందుకు 2వాహనాలలో సిద్ధంగా ఉన్న 180బస్తాలు,సుమారు 90క్వింటాలు బియ్యాన్ని చాకచక్యంగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో మడికంటి రాము(పిండిప్రోలు),కోటపల్లి మణికంఠ,నేరెళ్ల గిరి,తిప్పారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి (రేషన్ డీలర్, ముత్తగూడెం),ఆంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారస్తుడు శ్రీనివాస్ రెడ్డి తో సహా వాహనాలపై పై కేసు నమోదు చేశామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూచుపూడి జగదీష్ తెలిపారు.

# టీయూడబ్ల్యూజెఎఫ్ ఉపాధ్యక్షులు హాబీబ్ అల్ జిలానీ మృతి





**-సంతాపం తెలిపిన అసదుద్దీన్ ఒవైసీ,విరహాత్ అలి,ఎంఎ మాజిద్, సయ్యద్ గౌస్**

**వరంగల్ జిల్లా బ్యూరో/ తరంగాలు:**
హైద్రాబాద్ సీనియర్ ఉర్దూ జర్నలిస్టు ఐ ఎన్ ఎన్ న్యూస్ ఛానల్ బ్యూరో చీఫ్ హబీబ్ అలీ అల్ జిలానీ గుండె పోటు తో బుధవారం ఉదయం మృతి చెందారు. సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్, తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ హబీబ్ అలీ అల్ జిలానీ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు . మృతునికి భార్యతో పాటు ఓ అబ్బాయి, ఇద్దరు బాలికలు ఉన్నారు. హబీబ్ అల్ జిలానీ ప్రముఖ వార్తా సేవ, ఉర్దూ ఛానల్ ఐ ఎన్ ఎన్ యొక్క బ్యూరో చీఫ్‌గా ఉన్నారు, బుధవారం జామియా మసీదు బార్కస్ మగ్రిబ్ ప్రార్థన తర్వాత అంత్యక్రియల ప్రార్థన చేసి హైదరాబాద్‌లోని బార్కాస్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగించారు. సీనియర్ జర్నలిస్ట్ హబీబ్ అల్ జిలానీ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్ ఐ ఎమ్ అధినేత ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, ఐ జే యూ విరహత్ అలి, తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎంఏ మాజిద్, కార్య దర్శి సయ్యద్ గౌస్, ఐఎన్ఎన్ న్యూస్ ఛానల్ చైర్మన్ హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ వలీవుల్లా, న్యూస్ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ షేక్ అహ్మద్, మొహసిన్, ఫరూక్ తోపాటు వరంగల్ జిల్లా నుండి ఆత్మక్రియలో పాల్గొన్న ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, ఇతర పాత్రికేయులు తమ సంతాపాన్ని తెలిపారు.

## అనధికార లేఅవుట్ స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**-జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
అనధికార లేఅవుట్ స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిడబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు, భీమారం ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగాల అధికారులు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను సంబంధించి నమోదు చేస్తున్న భూమి, ప్లాట్ ల వివరాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్ లో యాప్ లో క్రమబద్ధీకరణ చేయు భూముల, ప్లాట్ ల వివరాలు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వివరాల నమోదు సమయంలో ప్రభుత్వ భూములకు నష్టం కలగకుండా, నీటి వనరులు కాలువలు చెరువుల ఆక్రమణలకు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కట్టుదిట్టంగా నిర్వహించి సకాలంలో క్రమబద్ధీకరణ పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు సంబంధిత ధ్రువపత్రాలు లేనిచో సంబంధిత దరఖాస్తుదారుని నుండి సేకరించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రెడ్డికర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, రజిత ఈర్షద్, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# వారివి వెర్రి కూతలు,మావి అభివృద్ధి బాటలు






**-రైతు రుణమాఫీ సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**
**-టీ ఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేశాం**
**-జాబ్ కేలెండర్ తో నిరుద్యోగులకు అండగా నిలుస్తాం**
**రైట్ ఛాయిస్-**
**-శీనన్న ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**
**-మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు .ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకొన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి మాకే ఉందిఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేయిస్తా నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు. త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. నిరుద్యోగులను తీర్చిదిద్దడంలో మెండెం కిరణ్ మేటి 2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరూ కష్టపడి చదివి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు నుంచి పేరు తీసుకురావాలని కోరారు.

**మంత్రి పొంగులేటి సేవాభావం గ్రేట్: ఎంపీ రఘురాం రెడ్డి**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తి ఉండడం అరుదని కొనియాడారు. తన విజయంలో పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఓ ఎంపీగా జిల్లాలోని నిరుద్యోగుల బాగుకు తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రతిపాదికన ఉపాధి యూనిట్లను కేటాయించండి

**-బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో సమావేశం**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
స్వయం సహాయక మహిళ బృందాలకు యుద్ధ ప్రతిపాదికన ఉపాధి యూనిట్లను కేటాయించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లతో (సి ఓ) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు సంబంధిత అంశాల పై ఏర్పాటు చెందిన సమీక్షా సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బల్దియా వ్యాప్తం గా ఇప్పటివరకు గ్రౌండింగ్ ఐన యూనిట్ ల పురోగతిని సివోల వారిగా అడిగి తెలుసుకొన్న అనంతరం మాట్లాడుతూ ప్రతి సి ఓ వారంలోగా కనీసం 10 యూనిట్లను ఏర్పాటు లక్ష్యం గా పని చేయాలని ఎస్ ఎస్ జి బృందాలకు బ్యాంకు లింకేజీ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సి ఓ లు సహకరించాలని ఏర్పాటు చేసే యూనిట్లలో ప్రధానంగా క్యాంటీన్లు ఫుడ్ ప్రాసెసింగ్ క్యాటరింగ్ గృహ సేవిక నిర్మాణ రంగ సేవలు వంటి వాటికి ప్రాధాన్యం కల్పించాలని ఏర్పాటు చేసే ప్రతి యూనిట్ కి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు క్యాంటీన్లలో తయారయ్యే ఆహార పదార్థాలను మిగితా ఆహార పదార్థాల మాదిరిగా కోరుకున్న చోటికి అందించేలా స్విగ్గి వారి సహకారం తీసుకొని వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేలా చూడాలని ఎంబ్రాయిడరీ యూనిట్ లు ఎంచుకున్న బృందాలకు అమెజాన్ ద్వారా కొనుగోలు చేసేలా సహకరించాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ టి ఎం సి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్ శ్రీలత రాజ్ కుమార్ స్వాతి సునీల్ రజిత అలీ తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ పై చేపట్టిన రైతన్నల ధర్నా ను విజయవంతం అనిల్ జాదవ్

**ఇచ్చోడ :తరంగాలు**



ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై స్థానిక అంబేద్కర్ చౌక్ ఎదురుగా ఉదయం 10:00 గంటలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ రైతు భరోసా పైన ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. బోథ్ నియోజకవర్గం లోని రైతులు, రైతు సంఘా నాయకులు బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు కార్యకర్తలు, కమిటీ అధ్యక్షులు, సభ్యులు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు

## దిశ చైర్మన్ గా మొదటి సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ జి.నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో తరంగాలు**
అదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ బుధవారం జి ల్లా స్థాయి అభివృద్ధి సమన్వ య, మానిటరింగ్ మొదటి స మీక్ష (దిశ) సమావేశం జిల్లా క లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జి.నగేష్ ఎంపీ అధ్యక్షతన నిర్వహించిన ఈ స మావేశంలో జిల్లా కలెక్టర్ రాజ




ర్షి షా, అదిలాబాద్ శాసన స భ్యులు పాయల శంకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారు లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివి ధ అభివృద్ధి, సంక్షేమ కా ర్య మాల పురోగతిని సమీక్షించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన కా ర్యక్రమాల పై చర్చించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# అభివృద్ధి పనులే లక్ష్యంగా ఎమ్మెల్యే నాయిని

**-వార్డుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**
**-4వ,60వ డివిజన్ లలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు పాలకాయ కొట్టిన ఎమ్మెల్యే**
**-గ్యాంగ్ వర్క్ పేరుతో అన్ని కాలనీల్లో సమస్య నిర్మూలన చర్యలు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ క్రింద (ఎస్ డి ఎఫ్) హనుమకొండ నగరంలోని 4వ డివిజన్ జ్యోతి బసు నగర్ లో రూ. 10లక్షలు,60డివిజన్ వడ్డేపల్లి, టీచర్స్ కాలనిలో రూ. 35లక్షల తో అంతర్గత రోడ్ల (సీసీ ) నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం చేశారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో నియోజకవర్గన్ని అగ్రగామిగా ఉంచుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పర్యటనలో 4వ డివిజన్ పరిధిలోని లోటస్ కాలనీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాలనీ వాసులతో కలియతిరిగారు. ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజ్, నాలాల పై పేరుకుపోయిన పిచ్చి మొక్కలను త్వరగతన తీసేయాలని ఆదేశించారు. లోటస్ కాలనీకి రోడ్ల నిర్మాణం కొరకు సంబంధిత అధికారులు నివేదికలు అందించాలని తెలిపారు. లోటస్ కాలనిలో ప్రతియేట వర్షాలతో నీట మునిగే ప్రాంతాలకు పరిష్కార మార్గాలను చూపుతానని నేరుగా కాలనీ వాసులకు వివరించారు. సాయంత్రం వరకు సంబంధిత శాఖల అధికారులు వార్డులో పర్యటించి సమస్యలను నివృత్తం చేసే పనిలో ఉంటారని తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో "గ్యాంగ్ వర్క్ " ని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా రోజుకు ఒకటి లేదా రెండు వార్డులలో/కాలనీలలో మున్సిపాలిటీ, ఇతర శాఖల సిబ్బంది దాదాపు 20మంది పనులు చేస్తారని తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలకి వచ్చే ఏడాది నాటికి ఎలాంటి అవంతరాలు లేకుండా, ఖాబ్జాలకు గురైన ప్రాంతాలను తిరిగి యథాస్థానంలో ఉండేలా పనులు చేపడుతామని గుర్తుచేశారు.వడ్డేపల్లి,టీచర్స్ కాలనిలో స్థానిక ప్రజల అభిష్ట మేరకు మరో 20లక్షల నిధులు కేటాయిస్తానని ప్రస్తుత పనులను వేగవంతం చేయాలనీ కోరారు.వడ్డేపల్లిలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ నాయకులు ఇరగంటి రవీందర్, నలుబోల సతీష్, బిన్ని లక్ష్మణ్,చీకటి ఆనంద్,60వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ ఏనుకొంటి పున్నం చందర్, యుగేందర్, నవీన్, కమల్, అక్మాల్, సాదిక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితులకు వైద్య సహాయం

**-వయనాడ్ బాధితులకు ఔషదాలు అందజేయటం అభినందనీయం**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**




**శేరిలింగంపల్లి తరంగాలు**

స్వామి వివేకానంద మెడికల్ మిషన్ ద్వారా కేరళ రాష్ట్రం వాయానాడ్ ప్రాంతం వరద బాధితులకు వైద్య సహాయం అందిస్తున్న వైద్య బృందనికి స్వామి వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు నందనం విష్ణు దత్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సమక్షంలో ఔషాదాలు పంపడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యూత్ ను ,విష్ణును ,తమ వంతు సహాయం అందించిన త్రివేణి విద్య సంస్థలు మరియు శ్రీ లేపాక్షి కళాశాల యాజ్యమాన్యాలను అభినందించారు, మన దేశం లో ఎలాంటి విపత్తు సంభవించిన అందరూ సహాయం చేసి అండగా నిలవాలని మన దేశం మన ప్రజలు అనే భావన అందరికీ కలిగేలా ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులను కల్పనను కృషిచేస్తా

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి కి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు దాదాపు యాభై మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం, ప్రహరీ గోడ నిర్మాణం, కరెంటు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతులైన భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం, కరెంటు వసతులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అశోక్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ కౌశల్ యోజన పతాకాన్ని సద్వినియోగం చేసుకోండి

**-పసునూరి భిక్షపతి చారి**



**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు**

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ లో టీకేఆర్ కాలేజ్ వద్ద జరుగుతున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ట్రైనింగ్ సెంటర్ ని సందర్శించిన కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం చేతివృత్తులు చేసుకునే 18 కులాలకు వర్తిస్తుందని చేతివృత్తుల పని లేక పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేక పేదవారు ఇబ్బంది పడుతున్న సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఈ విశ్వకర్మ పథకాన్ని తీసుకువచ్చి చేతివృత్తుల వారికి ఎంతో న్యాయం చేశారని ఆయన అన్నారు. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ట్రైనింగ్ అయిపోయాక బ్యాంకు మేనేజర్ తో వెళ్లి మాట్లాడాలని, వారు ఎవరైనా ఇబ్బంది పెడితే తనకు తెలియచేయాలేని ట్రైనింగ్ తీసుకుంటున్న వారికి భిక్షపతి చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ సెంటర్ ఉదయ్ సాగర్, శ్రీనివాస్ చారి, జంగా చారి, బిక్షపతి చారి, వెంకటేశ్ చారి, నరేష్ చారి, ప్రవీణ్ చారి, పాండురంగ చారి పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల భూ సేకరణ త్వరితగతిన పూర్తి






**-రాష్ట్ర ప్రభుత్వ రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్..**
**-భూ సేకరణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్ష**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరి చందన తో కలిసి జాతీయ రహదారుల భూ సేకరణ పై మంచిర్యాల, వరంగల్, హనుమకొండ పెద్దపల్లి , రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , ఖమ్మం జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సదరు భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించాలని స్పెషల్ సీఎస్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మంచిర్యాల - వరంగల్ - ఖమ్మం - విజయవాడ కారిడార్ వరంగల్ జిల్లాలో 38.2 కిలోమీటర్ల మేర రహదారి వెళుతున్నదని, అందులో 160 హెక్టార్లకు భూ సేకరణ చేసి అవార్డులు పాస్ చేసి 168 లబ్ధిదారులకు రూ. 10.38 కోట్లు పరిహారం అందించి, భూ స్వాధీనం చేసుకున్నామన్నారు. ధరల వ్యత్యాసం వల్ల మిగిలిన రైతులు భూమి ఇచ్చుటకు ముందుకు రావడం లేదని అన్నారు. పరకాల శాసనసభ్యులు, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో కలిసి మరోమారు రైతులతో చర్చించి త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సో అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీఓ కృష్ణవేణి తహసిల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు. పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులారా సిగ్గుపడండి

**-ఏ మొహం పెట్టుకుని రోడ్లపైకి వస్తారు?**
**-రైతులను రుణ విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**
**-సాంకేతిక లోపాలను పట్టుకుని విమర్శించడం సిగ్గుచేటు**
**-రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి**



**బాలానగర్ తరంగాలు**

తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ నిధులను విడుదల చేసి లక్షలాది మంది రైతులకు మాఫీ చేసింది, రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయించారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనీ.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరి, నిజమైన స్వేచ్ఛను పొందారని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రుణవిముక్తి పొందిన లక్షల మంది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకుల కళ్ళు మండుతున్నాయని విమర్శించారు. సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ కానీ కొద్ది మంది రైతుల విషయంలో వాస్తవాలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతుండడం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు ఆ పార్టీ నాయకులకు కడుపు మంటగా ఉందని అన్నారు. అయితే రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చుతున్నారని రోడ్లపైకి వచ్చి ధర్నా చేసేందుకు కుట్ర చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని విమర్శించారు. గత పదేళ్లు రైతులకు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేసి ఇప్పుడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు వేస్తుంటే రాజకీయంగా జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను నిలువునా ముంచారని పేర్కొన్నారు. లక్షలాది మంది రైతులకు వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కింద రాష్ట్రంలో వారి ఖాతాల్లో జమ చేస్తే బీఆర్ఎస్ కు కన్ను కుడుతుందని అన్నారు. అసలు ఏ మొహం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు ధర్నాకు సిద్ధమవుతున్నారో రైతాంగానికి చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక కళ్ళు మండుతున్న బీఆర్ఎస్ పార్టీ వైనాన్ని ప్రజలు చూస్తున్నారని తప్పకుండా రైతులే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## బిజినెస్

# ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా శక్తికాంత దాస్

## క్షకుపైగా కార్లను వెనక్కి తీసుకుంటున్న కియా, టెస్లా కంపెనీలు.. ఎందుకంటే..!



నాలుగు కంపెనీలకు సంబంధించిన ఏడు మోడల్స్‌లో 1,03,543 కార్లలో లోపాలు ఉన్నట్లు ఆయా కంపెనీలు గుర్తించాయి. టెస్లా కంపెనీ కార్లలోని మోడల్ లో సాఫ్ట్‌వేర్ లోపం ఉందని నిర్ధారణ అయ్యింది. కియా ఫ్రైడ్ కాంపాక్ట్ కారులోని హైడ్రాలిక్ ఎలక్ట్రిక్ కంట్రోల్ యూనిట్‌లో డ్యూరెబిలిటీ లేకపోవడంతో వెనక్కి తీసుకుంటున్నారు. అదేవిధంగా ఫోర్డ్ కంపెనీకి చెందిన కారులో బ్రేక్ బూస్టర్‌లో లోపం ఉంది. జీఎం ఏసియా పసిఫిక్ కంపెనీకి చెందిన కారులో ఎలక్ట్రిక్ బ్రేక్ కంట్రోల్ మాడ్యూల్‌లో సమస్య ఉంది. వాహన యజమానులు www.car.go.kr వెబ్‌సైట్ ద్వారాగానీ, 080-357-2500 నెంబర్‌కు కాల్ చేయడం ద్వారాగానీ తమ కారు రీకాల్ లిస్టులో ఉందో.. లేదో తెలుసుకోవచ్చని దక్షిణ కొరియా రవాణా మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ నెల ఆరంభంలో కూడా బీఎండబ్ల్యూ కొరియా, హుందాయ్ మోటార్, రెండు ఇతర కంపెనీలు తయారీ లోపాల కారణంగా స్వచ్ఛందంగా 1,72,000 వాహనాలను వెనక్కి తీసుకున్నాయి. యా, టెస్లాతోపాటు మరో రెండు కార్ల కంపెనీలు లక్షకు పైగా కార్లను వెనక్కి తీసుకోనున్నాయి. ఆయా కంపెనీల కార్లలో లోపాల కారణంగా కంపెనీలు వాటిని వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ విషయాన్ని దక్షిణకొరియా రవాణా మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. కార్లను రీకాల్ చేస్తున్న నాలుగు కంపెనీల్లో టెస్లా, కియాతోపాటు ఫోర్డ్ మోటార్, జీఎం ఏసియా పసిఫిక్ కూడా ఉన్నాయి.

ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వరుసగా రెండోసారి ప్రపంచంలోనే అత్యుత్తమ సెంట్రల్ బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. యూఎస్‌కు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఇచ్చిన ర్యాంకుల్లో ఆయనకు నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచారు. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రకారం.. ఈ ఏడాది శక్తికాంత దాస్‌కు ఏ ప్లస్ రేటింగ్ లభించిందని ఆర్‌బీఐ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఏ ప్లస్ రేటింగ్‌ను ముగ్గురు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారని పేర్కొంది. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీరేట్ల నిర్వహణ ఆధారంగా సెంట్రల్ బ్యాంకుల గవర్నర్‌లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించగా.. అద్భుతమైన పనితీరుకు ఏ, అధ్వాన్న పనితీరు కనబరిచిన వారికి ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. శక్తికాంత దాస్‌తో పాటు డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్?, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఏ ప్లస్ రేటింగ్‌ను సాధించిన వారిలో ఉన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ వార్షిక సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ బ్యాంకర్లను గౌరవిస్తుంది. వ్యూహాలు వాస్తవికత,



సృజనాత్మకత, పట్టుదల ఆధారంగా రేటింగ్స్ ఇస్తుంది. ఆయా గవర్నర్ల ద్వారా సమిష్టి కృషితో ప్రపంచవ్యాప్తంగా దేశాల్లో ద్రవ్యోల్బణ రేటును గణనీయంగా తగ్గించడంలో సహాయపడిందని పేర్కొంది. గ్లోబల్ ఫైనాన్స్ 1994 నుంచి ఏటా సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్ ప్రచురిస్తుంది. యూరోపియన్ యూనియన్, ఈస్టర్న్ కరేబియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ సెంట్రల్ ఆఫ్రికన్ స్టేట్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్‌తో సహా దాదాపు 100 దేశాలు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లను గ్రేడ్ చేస్తుంది.

## ఇన్ఫోసిస్ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. భారీ స్థాయిలో పెర్ఫార్మెన్స్ బోనస్ పే-అవుట్

దేశంలోని రెండవ అతిపెద్ద IT సేవల సంస్థ ఇన్ఫోసిస్ తన సిబ్బందికి గుడ్‌న్యూస్ చెప్పింది. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఉద్యోగుల నిరీక్షణకు తెరదింపిది. వారి కళ్లలో ఆనందం నింపే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ చర్య కాస్తా సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకునేందుకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని సంస్థ భావిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను జూన్ 30తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ఇన్ఫోసిస్ బోనస్ చెల్లింపులను ప్రారంభించింది. అర్హత కలిగిన ఉద్యోగులు సగటున 80 శాతం మేర పే అవుట్ పొందనున్నట్లు




తెలుస్తోంది. E 6 మరియు అంతకన్నా తక్కువ స్థాయిలోని ఉద్యోగులు అత్యధిక బెనిఫిట్ పొందనున్నట్లు పేర్కొంది. బెంగళూరు బేస్డ్ కంపెనీ క్యాంపస్‌లో ఈ స్థాయి శ్రామికశక్తి ఎక్కువగా పనిచేస్తున్నారు. మార్చి 31న ముగిసిన మొదటి త్రైమాసికంలో ఇన్ఫోసిస్ సగటున 60 శాతం బోనస్ ఆఫర్ చేసింది. అప్పటితో పోలిస్తే రెండో క్వార్టర్ నాటికి ఈ మొత్తంలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. గత కొంత కాలంగా తాము పొందుతున్న బోనస్‌లలో ఇది అత్యుత్తమమని కంపెనీ ఉద్యోగులు చెబుతున్నారు. అయితే త్రైమాసిక బోనస్ చెల్లింపులు వ్యక్తిగత పనితీరు మరియు సహకారాల ఆధారంగా మారుతూ ఉంటాయి. కేటాయించిన బడ్జెట్ ప్రకారం డెలివరీ యూనిట్ల మేనేజర్స్ ప్రతి ఉద్యోగికి తగిన బోనస్ శాతాన్ని నిర్ణయిస్తారు.

## నన్ను క్రికెట్ ఆడనివ్వలే.. ఆ రోజుతో నాన్న మనసు మారింది

ఒకే ఓవర్లో ఐదు సిక్సర్లతో హీరో అయిన రింకూ సింగ్ ఇక వెనుదిరిగి చూడట్లేదు. టీమిండియా తరఫున కూడా ఫినిషర్‌గా చెలరేగిపోతున్నాడు. పొట్టి క్రికెట్ సంచలనంగా మారిన రింకూ ఎన్నో కష్టాలను దాటి ఈ స్థాయికి చేరాడు. పేదింటి బిడ్డగా ఎన్నో ఇబ్బందులు పడిన అతడు తన కెరీర్ తొలినాళ్ల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.కామెంటేటర్ ఆకాశ్ చోప్రా తో మాట్లాడుతూ.. 'మా నాన్న నన్ను క్రికెట్ ఆడనిచ్చేవారు కాదు. క్రికెట్ ఆడానని తెలిస్తే చాలు బాగా కొట్టేవారు' అని రింకూ చెప్పాడు. 'మా నాన్న ఖాంచంద్ర సింగ్‌కు నేను క్రికెట్ ఆడడం నచ్చేది కాదు. అందుకని ఆయన నన్ను తరచూ కొట్టేవారు. బుద్ధిగా చదువుకోవాలని లేదంటే తనతో పాటు పనికి రావాలని పదే పదే చెప్పేవారు.యితే.. 2012లో నేను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాను. దాంతో, నాకు బహుమతిగా బైక్ లభించింది. ఆ రోజు నుంచి నాన్న నన్ను తిట్టడం ఆపేశారు. ఆయనకు నాపై నమ్మకం కలిగింది' అని




రింకూ తెలిపాడు. ఉత్తర ప్రదేశ్‌లోని గూపిగంజ్ రింకూ తండ్రి ఖాంచంద్ర సింగ్ స్వగ్రామం. వంటగ్యాస్ సిలిండర్ల కంపెనీలో ఆయన పనిచేస్తున్నారు. కొడుకు భారత జట్టుకు ఎంపికయ్యాక కూడా ఆయన తన వృత్తిని మానలేదు. ఇప్పటికీ రోజూ ఆటోలో ఇంటింటికి, హొటళ్లకు ఖాంచంద్ర సిలిండర్లు చేరవేస్తున్నారు.

**-కోల్‌కతాకు హ్యాండిస్తాడా..?**

ఐపీఎల్ పదహారో సీజన్( IPL 2023)లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున రింకూ ఆడిన తీరు అమోఘం. సంచలన ఇన్నింగ్స్‌తో ఈ చిచ్చరపిడుగు భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఫినిషర్‌గా తన మార్క్ ఇన్నింగ్స్‌లతో అలరించిన రింకూ.. శ్రీలంక పర్యటనలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. దాంతో, 18వ సీజన్‌లో కోల్‌కతా అతడిపై భారీ ఆశలే పెట్టుకుంది. అయితే.. ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆ ఫ్రాంచైజీకి హ్యాండ్ ఇచ్చేలా ఉన్నాడు. ఒకవేళ తనను కోల్‌కతా వదిలేస్తే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కు ఆడుతానని రింకూ చెప్పాడు. పదహారో సీజన్‌లో శివాలెత్తిపోయిన రింకూ సింగ్‌కు 17వ సీజన్‌లో చాన్స్‌లే రాలేదు. నాలుగైదు ఇన్నింగ్స్‌లు ఆడినా మనపటిలా చెలరేగకపోయాడు. దాంతో, ఈసారి కోల్‌కతా అతడిని వదిలేస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో, రింకూ కూడా కొత్త జట్టుకు మారేందుకు ఉత్సాహంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## స్పోర్ట్స్

## 'తలైవా' గెటప్‌లో పంత్.. చెన్నై సూపర్ కింగ్స్‌కు వెళ్తున్నాడా..?



భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐపీఎల్ భవితవ్యంపై రోజుకో మాట వినిపిస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని అట్టి పెట్టుకుంటుందా? లేదా? అనేది తెలియడం లేదు. మరోవైపు ఈ డాషింగ్ బ్యాటర్ 18వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కు ఆడుబోతున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఫొటో ఒకటి తెగ వైరల్ అవుతోంది. ఆ ఫొటోలో పంత్ "కబాలి సినిమాలో రజినీ కాంత్ మాదిరిగా స్టయిల్‌గా కూర్చొని ఉన్నాడు. తమిళ ప్రజలు ఎంతగానో ఆరాధించే తలైవా గెటప్‌లో పంత్ కనిపించేసరికి.. ఫ్రాంచైజీ మారుతున్నావా? చెన్నై సూపర్ కింగ్స్‌కి వస్తున్నావా? అంటూ అభిమానులు కామెంట్లు పెడతున్నారు. పంత్ సీఎస్కేకు ఆడాలనకోవడం వెనక మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ హస్తం ఉండొచ్చని కొందరి అభిప్రాయం. ఎందుకంటే..? పదిహేడో సీజన్‌లో కెప్టెన్సీ వదిలేసిన మహీ భాయ్ మరో సీజన్ ఆడడం సందేహమే. దాంతో, వికెట్ల వెనకాల ధోనీలా చురుకుగా ఉండే, బ్యాటుతోనే విధ్యంసం సృష్టించే పంత్ సీఎస్కే కూర్పులో చక్కగా సరిపోతాడు. అందుకని చెన్నై సైతం వేలంలో లేదంటే ట్రేడింగ్ పద్ధతిలో పంత్‌ను కొనేందుకు సిద్ధంగా ఉండే అవకాశం ఉంది.రెండేండ్ల క్రితకం కారు యాక్సిడెంట్‌లో పంత్ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. మోకాలి సర్జరీ, ఆ తర్వాత నేషనల్ క్రికెట్ అకాడమీలో కఠోర వ్యాయామాల తర్వాత ఈ యంగ్‌స్టర్ ఫిట్‌నెస్ సాధించాడు. దాదాపు ఏడాది విరామం అనంతరం పంత్ 17వ సీజన్‌తో ఐపీఎల్‌లో పునరాగమనం చేశాడు. ఆసీస్ స్టార్ డేవిడ్ వార్నర్ నుంచి పగ్గాలు అందుకొని మళ్లీ సారథిగా ఢిల్లీని నడిపించాడు. అయితే.. ఆటగాడిగా మునుపటి ఫామ్ అందుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ జట్టను ప్లే ఆఫ్స్ చేర్చలేకపోయాడు. దాంతో, ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న ఢిల్లీ మేనేజ్‌మెంట్ కొత్త కెప్టెన్ వేటకు సిద్ధమైంది.

## వరల్డ్ కప్ ట్రోఫీకి ప్రత్యేక పూజలు, హారతి.. ఎక్కడంటే..?

పొట్టి ప్రపంచ కప్ విజయంతో భారత జట్టు 14 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. బార్బడోస్ వేదికపై సగర్వంగా ట్రోఫీని అందుకున్న టీమిండియా యావత్ భారతావనిని పులకింపజేసింది. మెన్ ఇన్ బ్లూకు ఇది రెండో టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ కాగా.. మొత్తంగా నాలుగో వరల్డ్ కప్. అందుకని ఈ ట్రోఫీకి భారత కెప్టెన రోహిత్ శర్మ (%=శీష్ట్రఙ్ ాష్ఘుతీఏ్ఝు%) ప్రత్యేక పూజులు చేయించాడు. అది కూడా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సిద్ధి వినాకుడి ఆలయంలో. భారత కెప్టెన్ రోహిత్, బీసీసీఐ సెక్రటరీ జై షా లు ముంబైలోని బుధవారం సిద్ధి వినాయకుడి ని దర్శించుకున్నారు. తమ వెంట తీసుకొచ్చిన ఆ వరల్డ్ కప్ ట్రోఫీని రోహిత్, షాలు విఘ్నేశ్వరుడి సన్నిధిలో పెట్టారు. దాంతో, అక్కడి అర్చకులు ప్రపంచ కప్ ట్రోఫికి ప్రత్యేక పూజలు చేసి హారతి



ఇచ్చారు.అనంతరం గణనాధుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ భారత జట్టుపై ఉండాలని రోహిత్, షాలు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు టీమిండియా సారథి, షాలను గులాబీ రంగు షాలువాలతో సన్మానించారు. ముంబైలోని సిద్ధి వినాయక దేవాలయం ఎంత పాపులరో తెలిసిందే. దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశీయులు కూడా ఈ గుడిని సందర్శించి పులకించిపోతారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పేరొందిన సిద్ధి వినాయకుడి అంటే భారత్‌లోని పలువురు వ్యాపారవేత్తలు, బాలీవుడ్ తారలు, క్రికెటర్లకు ఓ సెంటిమెంట్.




## సరిపోదా శనివారం... మీ అందరితో కలిసి చూస్తా

-హీరో నాని సంచలన ప్రకటన

నాని హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 29న విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాని సినిమా గురించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. అభిమానులను ఉద్దేశించి నాని మాట్లాడుతూ.. 'మన మధ్య ఒక నమ్మకం, బంధం ఉంది. మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే సినిమా ఇది. ఇప్పుడే చెబుతున్నా సినిమా హాళ్లు.. సినిమా హాళ్లలా ఉండవు. కాన్సర్ట్‌లా మారనున్నాయి. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అదరగొట్టేస్తున్నారు. ఈ చిత్రాన్ని మీ అందరికీ చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సుదర్శన్ 35 ఎంఎంలో మీ అందరితో కలిసి సినిమా చూస్తా. నాతో సినిమా చూడ్డానికి వచ్చే ప్రతి అభిమాని చేతికి ఇలాంటి వస్త్రాన్ని కట్టుకుని రావాలి. కలుద్దాం. కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. 24న ప్రీ రిలీజ్ జరగనుంది. ఆరోజు చాలా విశేషాలు చెబుతాం అని అన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ.. ఎస్.జె.సూర్య గురించి ముఖ్యంగా చెప్పాలి. 'గేమ్ ఛేంజర్' షూట్‌లో ఆయన ఎక్కువగా 'సరిపోదా శనివారం' గురించే మాట్లాడుతున్నారు. ఈ సినిమా విశేషాలను చెబుతున్నారు. దీనికి సంబంధించిన విషయాలను నాకు తరచూ షేర్ చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి. ట్రైలర్ రిలీజ్ అయిన వెంటనే నాని, నిర్మాత దానయ్య, దర్శకుడు వివేక్‌కు కాల్ చేశా. 'ఎంసీఏ', 'దసరా' చిత్రాలను ఇది తప్పకుండా బీట్ చేస్తుందని నేను నమ్ముతున్నా అని తెలిపారు. గతంలో నేనొకసారి దిల్‌రాజును కలిశా. ఎలాంటి దర్శకులతో వర్క్ చేయాలనుకుంటున్నావు? అని ఆయన నన్ను అడిగారు. దానికి నేను వేణు మంచి దర్శకుడని.. చక్కగా సినిమాలు తెరకెక్కిస్తున్నాడని.. అలాంటివారితో వర్క్ చేయాలని ఉందని చెప్పా. అది మేము సరదాగా మాట్లాడుకున్నాం. కొన్ని రోజులకు అది బయటకు వచ్చింది. మా కాంబోలో తప్పకుండా సినిమా ఉంటుంది. అది ఎప్పుడు అనేది చెప్పలేనని నాని తెలిపారు.



## తగ్గేదేలే అంటోన్న విజయ్‌సేతుపతి.. మహారాజ మరో రికార్డ్

ఈ ఏడాది మహారాజ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి మక్కళ్ సెల్వన్ 50 గా ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో వచ్చిన మహారాజ జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. థియేటర్లలో మంచి వసూళ్లు రాబట్టి నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఇచ్చింది.ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో (జులై 8-14 మధ్యలో) నాలుగో స్థానంలో నిలిచి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. తాజాగా మరో అరుదైన ఫీట్ ఖాతాలో వేసుకుంది. నెట్‌ఫ్లిక్స్‌లో మహారాజ ఎక్కువ వ్యూస్ (18.6 మిలియన్ వ్యూస్) సాధించిన ఇండియన్ సినిమాగా అరుదైన రికార్డు నమోదు చేసింది. మహారాజ హిందీ చిత్రాలు (17.1 మిలియన్ వ్యూస్)ను అధిగమించి మరీ ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న మహారాజ అన్ని వెర్షన్లలో రికార్డ్స్ సృష్టిస్తూ ఇండియాలో మొదటి నుంచి నంబర్ వన్ స్థానంలో నిలుస్తోంది. ఈ మూవీలో అనురాగ్ కశ్యప్, సచనా నిమిదాస్, మమతా మోహన్ దాస్, నట్టి (నటరాజ్), భారతీరాజా, అభిరామ్, సింగంపులి, అరుల్దాస్, మునిష్కాంత్, వినోద్ సాగర్, బాయ్స్ మణికందన్, కల్కి కీలక పాత్రలు పోషించారు. ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మించిన ఈ చిత్రానికి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు.



## ఊహించని పరిణామాలు నా జీవితంలో జరుగుతున్నాయి

ఒకప్పుడు టాలీవుడ్ లో టాప్ హీరోయిన్‌గా రకుల్ ప్రీత్ సింగ్ రాణించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ అనే సినిమా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా క్లిక్ అయ్యింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు అందరితో కలిసి నటించింది. టాలీవుడ్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్ గా చేసిన ఈ అమ్మడు తమిళ్ లోనూ సత్తా చాటింది. అక్కడ కూడా స్టార్ హీరోలతో జతకట్టింది. టాలీవుడ్ లో ఈ అమ్మడికి పోటీ పెరగడంతో అవకాశాలు కూడా తగ్గుతూ వచ్చాయి. కొత్త ముద్దుగుమ్మలు ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారడంతో రకుల్ కు మెల్లగా ఛాన్స్ లు తగ్గాయి.. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయినా జాకీ భగ్నానితో ప్రేమాయణం సాగించింది. ఇటీవలే ఈ ఇద్దరూ పెళ్లి కూడా చేసుకున్నారు. దాదాపు రెండేళ్లు డేటింగ్ లో ఉన్న ఈ ఇద్దరు ఈ ఏడాది ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత ఈ అమ్మడు రీసెంట్ గా కమల్ హాసన్ హీరోగా నటించిన భారతీయుడు 2 సినిమాలో కనిపించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటోంది. గ్లామరస్ ఫొటోలతో పాటు తన జిమ్ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది ఈ ముద్దుగుమ్మ. రకుల్ ప్రీత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి రకుల్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నాపై మీరు చూపిస్తున్నదాన్ని ప్రేమ అనాలో లేక నా అదృష్టం అనాలో తెలియడంలేదు. సినీ బ్యాగ్రౌండ్ నుంచి రానప్పటికీ .. ప్రేక్షకులు నను ఆదరించారు. ఆడియన్స్ నాపై చూపిస్తున్న ప్రేమకు, ఆదరణకు నేను ఎంతో రుణపడి ఉంటాను. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయాను. వేరు వేరు ఇండస్ట్రీలో పని చేస్తూ కొత్త వ్యక్తులను కలుస్తూ.. ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. ఇంత గొప్ప అవకాశం దేవుడు నాకు ఇచ్చాడు. నాకు తెలిసి జీవితంలో అన్ని సడన్ గానే జరుగుతున్నాయి. ఇలాంటి ఊహించని పరిణామాలకు ప్లానింగ్ అంటూ ఏమీ ఉండదు. వాటంతట అవి జరిగిపోతున్నాయి.. జీవితంలో ఒక్కో మెట్టు ఎదగటానికి అవే సహాయం చేస్తాయంటూ చెప్పుకొచ్చింది రకుల్ ప్రీత్ సింగ్. రకుల్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## పుష్ప-2 పై ర్యూమర్స్ కంటిన్యూ...

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి.

## టాలెంట్‌కు వేదికగా సోషల్ మీడియా

### ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి

ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభ మైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్‌మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరమే ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆమెను సెలెక్ట్ చేయడం తన ఒక్కడి నిర్ణయం కాదని.. చిత్రబృందం మొత్తం నిర్ణయమని ఆయన తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వీ విషయానికి వస్తే.. ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా ఆమె యువతకు సుపరిచితురాలు. హిందీతో పాటు, తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్‌లు ఎంతగానో అలరిస్తాయి. దాదాపు 7 లక్షల మంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**